క్లుప్తంగా

పాఠశాలకు బీరువా, కుర్చీలు అందజేత



లింగాల(గంపలగూడెం):మండలంలోని లింగాల ప్రాథమికోన్నత పాఠశాలకు గురువారం దాత రూ.25 వేల విలువైన పర్నీచర్‌ను అందజేశారు. మండవ భద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ఎం.సురేంద్రర్‌రెడ్డి పది కుర్చీలను, ఒక ఇనుప బీరువా కొనుగోలు చేయగా వాటిని దాత సోదరుడు మధుసూదన్‌రెడ్డి పాఠశాల హెచ్‌ఎం రమేష్‌కు అందజేశారు. ఈసందర్భంగా మధుసూధన్‌రెడ్డిని పాఠశాల సిబ్బంది సన్మానించారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు...

మండలంలోని పెనుగొలను కోట మార్కండేయ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత యేడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల స్థాయి ఉత్తమ ప్రతిభ చూపిన ఇద్దరు విద్యార్థులకు విశ్రాంత హెచ్‌ఎంలు ఊటుకూరు భాస్కరరావు, ఊటుకూరు లీలావతి దంపతుల జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 564మార్కులు సాధించిన తోట చందనకు రూ.5 వేలు, 552 మార్కుల సాధించిన షేక్ జాన్‌బీకి రూ.3 వేలు అందజేశారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నెమలి(గంపలగూడెం):వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవ కార్యక్రమం రెండవ రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. విష్వక్సేన పూజతో ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి గోపాలాచార్యులు అర్చక బృందంచే ప్రారంభించారు. పుణ్యాహవచన, పవిత్ర శుద్ధి, కుండేష, అగ్నిప్రతిష్టాపన, త్రేతాగ్ని, విశేష హోమాలు నిర్వహించారు. శుద్ధి చేసిన పవిత్రాల శయనాధివాసం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కావూరి శౌరేఖ, సహాయ కమిషనర్ ఎన్వీ సాంబశివరావు, భక్తులు పాల్గొన్నారు.

ఆదర్శ కమ్యునిస్టు బత్తుల వెంకటేశ్వరరావు



నూజివీడు: పేదల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ తుది శ్వాస విడిచిన బత్తుల వెంకటేశ్వరరావు ఆదర్శనీయ కమ్యూనిస్టని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. ఈ నెల 5న అకాల మరణం చెందిన నూజివీడు నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు సంతాప సభను మండలంలోని దిగవల్లిలో గురువారం ఏలూరు జిల్లా సీపీఐ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంతాప సభకు హాజరైన జల్లి విల్సన్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం కమ్యూనిస్టు విలువలను కాపాడుతూ ప్రజల మనిషిగా ఎదిగిన బత్తుల మృతి బాధాకరమన్నారు. సీపీఐ జాతీయ సమితి నాయకులు అక్కినేని వనజ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు నిబద్ధతతో పని చేసిన కమ్యూనిస్టు బత్తుల వెంకటేశ్వరరావు అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, సీపీఐఎంఎల్ నాయకులు హరినాథ్, వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, సీపీఐ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్ పంపిణీ



నరసాపురం(విస్సన్నపేట): స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా మండలంలోని నరసాపురం కెనరాబ్యాంక్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ బాలికలు 5, 6, 7 తరగతుల వారికి రూ.3 వేలు, 8, 9, 10 తరగతుల వారికి రూ.5 వేలు నగదును అందించినట్లు బ్యాంక్ మేనేజర్ నరసింహారావు తెలిపారు. హెచ్‌ఎం శోభాలత పాల్గొన్నారు.

దక్షిణామూర్తికి పంచామృత అభిషేకాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మల్లేశ్వర స్వామివారి ఆలయం వద్ద గురువారం దక్షిణామూర్తికి పంచామృత అభిషేకాలు, విశేష అర్చన నిర్వహించారు. మల్లేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలోని దక్షిణామూర్తికి అభిషేకాలు నిర్వహించారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గంపలగూడెం: స్వాతంత్ర్య వేడుకలను మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, బ్యాంక్‌లు, పోస్టాఫీసుల వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజకుమారి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఎస్ శ్రీను, ఎమ్మార్సీలో ఎంఈవో పీవీడీఎల్ నరసింహారావు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కోట పుల్లమ్మ, గాంధీసెంటర్‌లో ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు వేములపల్లి రామకృష్ణ, గోసవీడులో ఆర్య వైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాళ్ళా చిన్నసత్యంబాబు, కేజీబీవీలో ఎస్ఎంసీ చైర్మన్ ఎం.విజయలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గంపలగూడెం హైస్కూల్లో విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకొంది. దుందిరాలపాడు యూపీ స్కూల్‌లో విద్యార్థులు హర్ ఘర్ తిరంగా అంటూ జాతీయ జెండాల ప్రదర్శన చూడముచ్చటగా సాగింది.

మైలవరం మండలంలో....

మైలవరం:స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించుకుందామని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండలంలో...

ఇబ్రహీంపట్నం:కొండపల్లి మున్సిపాల్టీ కార్యాలయం వద్ద పలువురు కౌన్సిలర్‌లు, వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు. కొండపల్లిలో షాలేము ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చిలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో త్రివర్ణపతాకం ఎగురవేశారు. కమిటీ ప్రతినిధులు కమిటీ ప్రతినిధులు ప్రభుదాస్, ఇస్సాక్, సాల్మన్‌రాజు, సుభాకర్, శామ్యూల్, సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. దొనబండ ఎంపీపీ పాఠశాలలో సర్పంచ్ డి.రాజేంద్రప్రసాద్ జెండా వందనం చేశారు. ఎంపీటీసీ ముద్దంగుల రంగస్వామి, హెచ్‌ఎం అమర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. దొనబండలో సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.మహేష్ క్వారీ కార్మికులతో కలసి జెండా ఆవిష్కరించారు. నిమ్రా కళాశాలలో అకడమిక్ డైరెక్టర్ టి.నారాయణమూర్తి త్రివర్ణపతాకం ఆవిష్కరించారు. కొటికలపూడిలో సర్పంచ్ రెంటపల్లి నాగరాజు జెండా ఎగురవేశారు. ఎన్టీటీపీఎస్‌లో చీఫ్ ఇంజినీర్ టి.నాగరాజు జాతీయ నేతల చిత్ర పటాలకు నివాళులర్పించారు. రింగ్ సెంటర్‌లో బీజేపీ నాయకులు రేగళ్ల రఘునాథరెడ్డి జెండా వందనం చేసి స్వీట్లు పంచారు. కొండపల్లిలో డీసీసీ అధ్యక్షుడు బొర్రా కిరణ్ జాతీయ జెండా ఎగురవేశారు. నాయకులు పాల్గొన్నారు.

జి.కొండూరు మండలంలో...

జి.కొండూరు:మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ జాతీయ జెండాను ఎగరవేశారు.

రాయనపాడు(విజయవాడరూరల్):రాయనపాడు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ కాటంనేని కళ్యాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని మాజీ సైనికులకు, గ్రామపెద్దలకు నూతన వస్త్రాలను కళ్యాణి పూర్ణచంద్రరావు దంపతులు బహూకరించి సత్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి పి.మురళీమోహనరావు పాల్గొన్నారు.

ఎన్టీటీపీఎస్ ఏపీ జెన్‌కో శిక్షణ కేంద్రంలో

ఇబ్రహీంపట్నం:ఎన్టీటీపీఎస్ ఏపీ జెన్‌కో శిక్షణ కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీఫ్ ఇంజినీర్ బి.శ్రీధర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. కొండపల్లిలో సీనియర్ సిటిజన్స్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఏఈఈ బ్రహ్మానందం జెండా వందనం చేశారు. సంస్థ అధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు. కొండపల్లి మోహనరావు వైద్యశాలలో డాక్టర్ మామిడి సీతారామారావు, జెండా ఎగురవేశారు. డాక్టర్ మామిడి రత్నమోహన్ పాల్గొన్నారు.

తిరువూరు మండలంలో....

తిరువూరు: పట్టణంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి మోతీలాల్ నాయక్, రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో మాధవి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు లక్ష్మి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ గిరిబాబు, పోలీసుస్టేషన్లో ఎస్ఐ సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గద్దల భారతి, నగరపంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థుల గౌరవవందనం స్వీకరించారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ సుశీలరావు, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కోటిరెడ్డి, జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పీఎస్ఎన్ రాజు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి గార్గేయి, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్లో సీఐ అశోక్, గ్రంథాలయంలో లైబ్రేరియన్ పద్మావతి, వాహినీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు జాతీయ పతాకాలు ఎగురవేశారు. తిరువూరు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. వైఎస్సార్సీపీ కార్యాలయం, కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ కార్యాలయాల్లో కూడా జెండా వందనం చేశారు.

తిరువూరురూరల్:మండలంలోని ఆంజనేయపురం మల్లేల, ఎర్రమాడు, వావిలాల, మునుకుళ్ళ, కోకిలంపాడు, లక్ష్మీపురం గ్రామాల్లో సర్పంచులు కుటుంబరావు, మరియమ్మ, రాధ, కుమారి, లక్ష్మి, శ్రీనివాసరావులు జాతీయ పతాకం ఎగురవేశారు. రోలుపడి, చింతలపాడు, అక్కపాలెం, చిట్టేల, గానుగపాడు, జీకొత్తూరు, ఎరుకోపాడు గ్రామాల్లోనూ నిర్వహించారు.

మైలవరం:ఎందరో మహానుభావుల త్యాగఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను స్మరించుకోవాలని ఏఎంసీ మాజీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి తెలిపారు . మైలవరంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మైలవరం పాత ఆసుపత్రి సెంటర్‌లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, చనుమోలు వెంకట్రావు, రాజీవ్ గాంధీల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల పార్టీ నాయకులు వెంకట్రావు, సీతారామయ్య, తోట తిరుపతిరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎ.కొండూరు మండలంలో

ఎ.కొండూరు: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మీ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి. ఆశయ్య, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి స్వాతి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం ఆర్.సత్యం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చల్లా కృష్ణ,, కంభంపాడు పీఏసీఎస్‌లో పీఏసీఎస్ అధ్యక్షుడు నరెడ్ల వీరారెడ్డి, కంభంపాడు జెడ్పీహెచ్ఎస్‌లో సచివాలయంలో సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపీటీసీ కోట పుల్లారావు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ భూక్య గనియా, వైస్ ఎంపీపీలు గుంటక శివారెడ్డి, సిద్ధం పద్మ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జి. కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి, కె. చెన్నారావు, టి. వెంకటేశ్వరరెడ్డి, ఎ.వెంకటరెడ్డి, కె. పుల్లారావు, ఎం.సాంబయ్య, జి.వెంకట్రావు, జూపల్లి రాజేష్, ఎంఈఓ రాజశేఖర్, ఎంఈఓ-2 కేశవరావు పాల్గొన్నారు.

తిరువూరు:విద్యార్థులు సామాజిక మాధ్యమాలను అవసరం మేరకే వినియోగించుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. స్థానిక సుందరయ్య భవన్లో గురువారం బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. స్టేట్ బ్యాంక్ తిరువూరు శాఖ మేనేజరు ప్రసాద్, సప్తగిరి గ్రామీణ బ్యాంకు రిటైర్డు మేనేజరు పసుమర్తి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాపారావు, హరికృష్ణ పాల్గొన్నారు.

ముసునూరు: మువ్వన్నెల జెండాల రెపరెపలతో మండలం కళకళలాడింది. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు, ఎస్ఎంసీ చైర్మన్లు, ఉపాధ్యాయులు, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ముసునూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో జి.రాణి ఆధ్వర్యంలో ఎంపీపీ కొండా దుర్గాభవాని, వైస్ ఎంపీపీ రాజా నాయన, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రాంగణంలో మొక్కలు నాటారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజ్‌కుమార్, మానవ వనరుల కేంద్రం వద్ద ఎంఈవో సుబ్బారావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వాసు, పీహెచ్‌సీల వద్ద వైద్యాధికారులు షకీనా ఇవాంజిలిన్, కరీముల్లా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఏవో సాయిరాము, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్య ప్రసాద్, ఉపాధి ఏపీవో రోజ్‌లీల, వెలుగు ఏపీఎం కుంటం బాబు, తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి మండలంలో...

చాట్రాయి:మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లంకా నిర్మల జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దుర్గా ప్రసాదు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ స్వామి, చాట్రాయి ఎస్‌బీఐలో మేనేజర్ కిరణ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి.ప్రశాంతి జాతీయ జెండా ఆవిష్కరించారు. చనుబండ జెడ్పీ హైస్కూల్లో డాక్టర్ కొత్తగుండ్ల రాజగోపాల్ విద్యార్థులకు బహుమతులు అందించారు.

విస్సన్నపేట: మండలంలో అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి జాతీయ జెండా ఎగురవేసారు. జెడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ సాధు పాటి నాగమల్లేశ్వరి, వైస్ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, ఎంపీటీసీ సభ్యులు గద్దల మల్లయ్య, మేడా తిరుపతిరావు, ఈఓపీఆర్డీ ఝాన్సీరాణి, ఎంఈఓ సుధాకర్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నాగమల్లేశ్వరి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎక్స్ సర్వీస్‌మెన్ తుంగల నరేంద్రను సన్మానించారు. తహసీల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ లక్ష్మీకళ్యాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హాస్పటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



కొండపల్లి మున్సిపాల్టీ వద్ద జెండా ఆవిష్కరించిన వార్డు కౌన్సిలర్‌లు, వివిధ పార్టీల నాయకులు

మహానుభావుల త్యాగఫలం.. దేశ స్వాతంత్ర్యం

నూజివీడు: ఎందరో మహానుభావుల త్యాగ ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని నూజివీడు మున్సిపల్ చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీ దుర్గ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం జాతీయ పతకాన్ని చైర్‌పర్సన్ ఎగుర వేశారు. కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని చిన్న గాంధీబొమ్మ సెంటర్, పెద్ద గాంధీబొమ్మ సెంటర్, గుర్రంగేటుల వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. దీనిలో భాగంగా నాయకులు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణీదుర్గ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు శీలం రాము, కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, నాయకులు పగడాల సత్యనారాయణ, మలిశెట్టి బాబీ, గాదెరెడ్డి రంజిత్‌రెడ్డి, కౌన్సిలర్ కొప్పుల ప్రదీప్, కాలి సుగుణరావు, దామెర జోగారావు, తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో వై.భవానీ శంకరి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జాతీయ పతకాన్ని ఎగురవేసి కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంచారు. కోర్టు భవనాల ఆవరణలో 15వ అదనపు జిల్లా జడ్జి ఎ.నాగశైలజ, ట్రిపుల్‌ఐటీలో డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్, సీఐ కార్యాలయంలో రూరల్ సీఐ కె.రామకృష్ణ, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎంవీవీఎస్ మూర్తి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆరేపల్లి శిరీష, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ సుబ్బారావు, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రత్తిపాటి విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మరీదు కృష్ణ, నాయకులు పరిమి సాగర్ కుమార్, పల్లెపాం ప్రసాద్, యార్లగడ్డ ఆంజనేయులు, విఠల్ కుమార్, సూర్యదేవర ప్రసాద్, ఎండీ షరీఫ్, ప్రకాష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



విస్సన్నపేట మండలపరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



రాయనపాడులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ కళ్యాణి



తిరువూరులో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ సత్యనారాయణ



విస్సన్నపేటలో ఎక్స్‌సర్వీస్‌మెన్ నరేంద్రను సన్మానిస్తున్న ఎంపీపీ మెర్సీవనజాక్షి, నాగమల్లేశ్వరి



ముసునూరు పీహెచ్‌సీ వద్ద మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైద్యులు



చంద్రాల గ్రామ సచివాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున గ్రామ సర్పంచ్



ఎన్టీటీపీఎస్‌లో జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న చీఫ్ ఇంజనీర్



జి.కొండూరు ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



కుంటముక్కల గురుకుల పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు



నూజివీడులో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణిదుర్గ



నూజివీడులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీవో వై.భవానీ శంకరి



తిరువూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో మాధవి



మైలవరంలో కేక్ కట్ చేస్తున్న సర్నాల తిరుపతిరావు, అప్పిడి సత్యనారాయణ, వెంకట్రావు తదితరులు



గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద నేతల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం



దుండిరాలపాడులో జాతీయ జెండాల ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు



ముసునూరులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో తదితరులు



తిరువూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకల్లో నాయకులు

విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు

మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల నుంచి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మట్టి అక్రమ తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నా అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం ఆశ్చర్యంగా ఉందని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. ముసునూరు మండలం సూరేపల్లిలో బీద మహిళ ఇంటి వద్దకు 4 ట్రిప్పులు మట్టి తోలితే పొక్లెయిన్‌కు తహసీల్దార్ రూ.25 వేలు జరిమానా విధించారని, దీనిపై తాను వినతిపత్రం సమర్పించేందుకు తహసీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లగా తహసీల్దార్ అప్పటికే వెళ్లిపోయారన్నారు. ఆ తరువాత తాను తిరిగి వెనకకు వచ్చేశాక రూ.15వేలు కట్టించుకున్నారన్నారు. అధికార పక్షం నేతలు అక్రమంగా మట్టిని తవ్వి విక్రయిస్తున్నా అధికారులు ఎందుకు వారికి జరిమానా విధించడం లేదని నిలదీశారు. అడవి భూమిలోని గ్రావెల్‌ను కొల్లగొడుతున్నా అటవీశాఖ అధికారులు కళ్లు మూసుకొని కూర్చుంటున్నారన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎవరైనా సరే అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తోలుతుంటే కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవోల దృష్టికి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ప్రతాప్ సూచించారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, ముసునూరు ఎంపీపీ కొండా దుర్గాభవాని, ఆగిరిపల్లి జడ్పీటీసీ పిన్నిబోయిన వీరబాబు, వైఎస్సార్‌సీపీ ముసునూరు మండలాధ్యక్షులు మూల్పూరి నాగవల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ కోటగిరి రాజానాయన, చాట్రాయి వైస్ ఎంపీపీ పుచ్చకాయల సుబ్బారెడ్డి, నాయకులు కొండా వెంకట్రావు, పరసా చెన్నారావు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, నాయకులు

జయహో భారత్ ఆర్ట్ కాంటెస్ట్‌కు విశేష స్పందన

కృష్ణలంక: చిన్నారుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ఎంబీ విజ్ఞాన కేంద్రం, రీ క్రియేట్ త్రీడీ లైఫ్ కాస్టింగ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జయహో భారత్ ఆర్ట్ కాంటెస్ట్‌కు విశేష స్పందన లభించింది. జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన వేల సంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయహో భారత్ అంటూ తమ దేశభక్తిని చాటారు. పలు చిత్రాలు ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు విజేతలకు బహుమతులు అందజేశారు. మోడ్రన్ అకాడమీ డైరెక్టర్ సుంకర పాపారావు, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.